ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
ఆదివారం 10 ఆగస్టు 2025



విలువైన భూములపై కన్ను
తాండూరులో ఎయిడెడ్ పాఠశాలల స్థలాల కబ్జాకు యత్నం
కోర్టుల్లో కేసులు ఉండగానే ఆక్రమణలు
పట్టించుకోని అధికారులు
7

ఆనందాల రాఖీ



మేడ్చల్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డికి రాఖీ కడుతున్న మహిళ

అన్నా చెల్లెళ్ల.. అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు, అనురాగానికి, అనుబంధానికి ప్రతీకైన రక్షాబంధన్ వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. సోదరులు తమ తోబుట్టువులకు కొత్తబట్టలు, కానుకలు అందజేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రాజకీయనాయకులు, అధికారులకు పలువురు చిన్నారులు, మహిళలు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. -ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



పెద్దేముల్: రాఖీ కడుతున్న చిన్నారులు





గిరి ప్రదక్షిణలో భక్తులు

వైభవంగా పాంబండ గిరి ప్రదక్షిణ

కులకచర్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాఖీ పౌర్ణమి సందర్భంగా కులకచర్ల మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ గిరి ప్రదక్షిణ శనివారం సాయంత్రం వైభవంగా సాగింది. ఈ ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. శివనామస్మరణతో పాంబండ క్షేత్రం మారుమోగింది. గిరి ప్రదక్షిణ 32వ నెల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ప్రతీ నెల పౌర్ణమి రోజు హిందు బంధువుల ఆధ్వర్యంలో ఇక్కడ గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నారు. ఆలయ చైర్మన్ మైపాల్‌రెడ్డి ముఖ ద్వారం ఎదుట ధ్వజారోహణం చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. ఈవో బాలనర్సయ్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. అర్చకులు దశరథం, పాండు శర్మ, అనంతమయ్య, అమరేందర్ భక్తులకు శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనం కల్పించారు. భక్తులకు అల్పాహారం సమకూర్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు టీచర్ నర్సింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కాగ్నాకు మహా మంగళహారతి



గంగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు, హారతి ఇస్తున్న అర్చకులు

తాండూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాగ్నా నది వద్ద శనివారం మహా మంగళహారతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తాండూరు పట్టణ సమీపంలోని కోకట్ కాగ్నా నదిలో తాండూరు బ్రహ్మణ అర్చక, పురోహితుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అక్కడ గంగమ్మ తల్లికి పసుపు కుంకుమలతో పాటు నైవేద్యాలను సమర్పించి భక్తి సంకీర్తనలు ఆలపిస్తూ పూజలు నిర్వహించారు. జీవ నదులతో కలుస్తూ, ఎన్నో ఉప నదులను తనలో కలుపుకుంటూ ఎన్నో జీవరాసులకు ప్రాణదారమైన , ఎన్నో జలరాశులకు నివాసమై మన తాండూరు కాగ్నా నదిని కాపాడుకోవడం, గౌరవించడం మన ధర్మమని ధర్మజాగరణ సమితి ప్రతినిధులు ఈ సందర్భంగా వివరించారు.

వ్యవసాయోత్పత్తులు, అనుబంధ వ్యాపారాలతో సంపద సృష్టించి ఆర్థిక స్వావలంబన సాధించాలన్న ఉన్నత లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తి దారుల సంఘాల(ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించినట్లుగానే వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ వారు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వీటిని కేంద్రం ఏర్పాటు చేసింది.



మరింత సహకారం

రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు శ్రీకారం

సంపద సృష్టి, ఆర్థిక స్వావలంబనే లక్ష్యం
జిల్లాలో 22 ప్రాథమిక వ్యవసాయ సంఘాలు
ఇందులో 13 సంఘాలు ఎఫ్‌పీవోలుగా గుర్తింపు
టమాట, క్యారెట్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సన్నాహాలు



వికారాబాద్, ఆగస్టు 9(ఆంధ్ర జ్యోతి ప్రతినిధి): వ్యవసాయం, వ్యవసాయానుబంధ కార్యక్రమాలకు పీఏసీఎస్‌లు ఆర్థికంగా సహకారం అందిస్తుండగా, ఎఫ్‌పీవోలు వ్యవసాయేతర ఉత్పత్తుల వ్యాపార కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేయనున్నాయి. భూసార పరీక్షలు, విత్తనం, ఎరువుల ఎంపిక, వినియోగం, లాభసాటి వ్యవసాయం, మార్కెటింగ్ సదుపాయం, సహజ సేంద్రియ పంటలు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు, భూమి, నీరు, గాలి, కాలుష్య నియంత్రణ, వ్యవసాయ ఆధారిత, వ్యవసాయేతర వ్యాపారాల నిర్వహణ, రైతు సమగ్రాభివృద్ధి కార్యక్రమాలు, గ్రామీణ యువత, మహిళలు, వ్యవసాయేతర ఉత్పత్తుల్లో సహకారం తదితర అంశాల్లో సహకారం అందించి ఆర్థిక స్వావలంబన సాధించేలా సంఘాలను పురోగాభివృద్ధి దిశగా ముందుకు నడిపించాలని

మిగతా 8వ పేజీలో...

ముందుగా ప్రాసెసింగ్ యూనిట్లు

జిల్లాలో ఎక్కువగా సాగయ్యే టమాట, క్యారెట్ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసే యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు దృష్టి సారించాయి. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో ఈ ప్రాంత రైతులకు సౌలభ్యంగా ఉన్న టమాట, క్యారెట్ ప్రాసెసింగ్ యూనిట్లతో పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవకాశం ఏర్పడనుంది.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు స్వశక్తితో ఎదిగి ఆర్థిక పరిపుష్టి సాధించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఒక్కో రైతు ఉత్పత్తిదారుల సంఘంలో 750 మంది రైతులను సభ్యులుగా చేర్చుకుంటారు. సభ్యుల నుంచి సభ్యుడి వాటా (సభ్యత్వం) కింద గరిష్ఠంగా రూ.2 వేలు వసూలు చేస్తారు. ఒక్కో సభ్యుడి నుంచి రూ. 2 వేల వంతున 750 మంది సభ్యులు ఉంటే ఆ ఎఫ్‌పీవోకు రూ.15 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూరనుంది. సభ్యులు సమాన

ఒక్కో సభ్యుడి నుంచి రూ.2 వేలు

వాటా ధనం సమకూర్చుకోవడం ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాల క్రియాశీలక నిర్ణయాల్లో సమష్టి నిర్ణయం తీసుకునే అవకాశం ఉండనుంది. క్రెడిట్ విలువ, సభ్యుల వాటా పెంచడంలో నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే వాటాదారుల్లో గరిష్ఠ వాటా ఎఫ్‌పీవో మొత్తం ఈక్విటీలో 10 శాతం కంటే ఎక్కువ ఉండకూడదు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, ఎఫ్‌పీవో పాలక మండలిలో మహిళా రైతు సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంటుంది. స్థిరమైన, ఆదాయం అంచనా ఆధారంగా వచ్చే 18 నెలల వ్యాపార ప్రణాళికలు, బడ్జెట్‌ను రూపొందించుకోవాల్సి ఉంటుంది. కాగా, వ్యాపార ప్రణాళికలు అనేవి ప్రాంతాలకు అనుగుణంగా రూపొందించుకోనున్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

డీటీడీవో కమలాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీటీడీవో కమలాకర్‌రెడ్డి

కులకచర్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను చెంచు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని డీటీడీవో కమలాకర్ రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని చెంచు కుటుంబాలకు పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా 520 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అలాగే 4 గ్రామాలకు మల్టీపర్పస్ సెంటర్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో భీమ్‌రెడ్డి, గోపాల్‌నాయక్, చెంచు హన్మంతు, రాములు, అరవింద్‌కుమార్, రాజన్న, హనుమంతు, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన ఉర్సే షరీఫ్ ఉత్సవాలు

తాండూరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణంలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఉర్సే షరీఫ్ ఉత్సవాలు శనివారం ముగిశాయి. శుక్రవారం రాత్రి ఉత్సవాల్లో ఆర్బీవీఎల్ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని పూలతో కూడిన దట్టిని కప్పారు. ప్రధాన ఘట్టాలైన దీపోత్సవం, ఖావ్వాలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శనివారం నమాజ్ బాజు, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గని పాషా, మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల పాల్గొన్నారు.



నులిపేద్దాం..



రేపటి నుంచి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం
1-19 ఏళ్ల లోపు వారికి అల్బెండజోల్ మాత్రల పంపిణీ
ఏర్పాట్లు పూర్తి చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు
జిల్లాలో 8,54,000మంది చిన్నారులు, విద్యార్థుల గుర్తింపు

మేడ్చల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): చిన్న పిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. 1 నుంచి 19 ఏళ్ల లోపు చిన్నారులు, కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తారు. రేపటి(11వ తేదీ) నుంచి 19 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 14 మండలాలు, జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్‌ల పరిధిలో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. అంతేగాకుండా 763 అంగన్‌వాడీ కేంద్రాలు, 607 పాఠశాలలు,1,102 ప్రైవేటు స్కూళ్లు, 152 కాలేజీలకు వెళ్లి అందజేస్తారు. జిల్లాలో మొత్తం 8,54,000 మంది చిన్నారులు, బాలలను గుర్తించారు.



ఏఎన్‌ఎమ్‌లు, ఆశా కార్యకర్తల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. అల్బెండజోల్ మాత్రల పంపిణీకి సంబంధించి జిల్లా, మండల స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా స్థాయిలో పీహెచ్‌సీ వైద్యులకు శిక్షణ ఇవ్వగా వారు ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.

పరిశుభ్రతే ప్రధానం..

అపరిశుభ్రతతోనే నులిపురుగులు శరీరంలో ప్రవేశిస్తుంటాయి. మట్టిలో ఆడుకోవడం, అదే చేతులతో ఆహార పదార్థాలు తినడం వంటివి చేస్తుంటారు. దీని వల్ల మట్టిలో

మిగతా 8వ పేజీలో...

తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి



చిన్నారులు, కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలను వేసేందుకు వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాం. జిల్లా వ్యాప్తంగా 8,54,000 మంది చిన్నారులను గుర్తించాం. రేపటి నుంచి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు, జ్వరం , ఫిట్స్ ఉన్నవారిని మినహాయించి 1 - 19 ఏళ్లలోపు ఉన్న ప్రతీ ఒక్కరికి ఈ మాత్రలు వేయించాలి. ఈ విషయంలో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి.

-ఉమాగౌరి, జిల్లా వైద్యాధికారి

విద్యుదాఘతంతో రైతు మృతి



బాస్యనాయక్(ఫైల్)

కులకచర్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బిందెం గడ్డతండాలో జరిగింది. బిందెం గడ్డతండా పంచాయతీ చింతల్‌కుంట తండాకు చెందిన రైతు బాస్యనాయక్(44) తన పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో సమస్య రావడంతో మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ సమస్య వస్తే అతనే మరమ్మతు చేశాడు. అదే క్రమంలో మళ్లీ మరమ్మతులు చేస్తూ షాక్‌కు గురై మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష

పరిగి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని వైద్య శాఖ అధికారిణి రజీయాబేగం, అంగన్‌వాడి టీచర్ వెంకటమ్మలు అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పద్మ, సుజాత, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

మర్పల్లిలో ఇళ్ల మధ్య పారుతున్న వరద



జలమయం

బస్వాపూర్‌లో ఇళ్లలోకి వరద నీరు
కొడంగల్‌లో నీట మునిగిన పంటలు
అత్యధికంగా బషీరాబాద్‌లో 55.0 మి.మీ. వర్షపాతం నమోదు

బంట్వారం/మర్పల్లి/కొడంగల్/పెద్దేముల్/ఘట్‌కేసర్/యాలాల, వికారాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ జిల్లాలో శనివారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బషీరాబాద్, బంట్వారం, కులకచర్ల, కొడంగల్, కోట్‌పల్లి, పూడూరు, ధారూరు, తాండూరు మండలాల్లో భారీగా వర్షం కురిసింది. కురిసిన ఈ వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి, లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. బంట్వారం మండలంలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాత్రి 8 గంటల వరకు జిల్లాలో అత్యధికంగా బషీరాబాద్ మండలంలో 55.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. బంట్వారంలో 50.0 మి.మీ., ఘట్టపహడ్‌లో 45.0 మి.మీ., కొడంగల్‌లో 37.5 మి.మీ., తొరమామిడిలో 36.5 మి.మీ., కోట్‌పల్లిలో 31.5 మి.మీ., మన్నేగూడలో 27.5 మి.మీ., ధారూరులో 26.8 మి.మీ., తాండూరులో 18.3 మి.మీ. వర్షపాతం నమోదైంది.జిల్లా వ్యాప్తంగా శనివారం పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బంట్వారం మండల



బస్వాపూర్‌లో ఇళ్లలోకి చేరిన వరద

మిగతా 8వ పేజీలో...



నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

షాద్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మునిసిపాలిటీ పరిధి భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్నా సత్వరమే పరిష్కరిస్తానన్నారు. ఈ కాలనీలో విద్యుత్తు లోఓల్టేజీ సమస్య ఉందన్న విషయాన్ని తెలుసుకొని అదనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, ఇబ్రహీం, ఖదీర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

కీసర రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు భరోసానిస్తాయని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎంపీ నివాసంలో శనివారం నాగారం మున్సిపాలిటీకి చెందిన కావడి కుమార్, నర్సింహులు, విజయలక్ష్మిలకు సీఎం సహాయనిధిలో భాగంగా ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీచైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అక్కాచెల్లెళ్ల ఆశీర్వచనాలే శ్రీరామరక్ష



రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లతో మంత్రి మల్లారెడ్డి, సోదరులు

మేడ్చల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అక్కాచెల్లెళ్ల ఆశీర్వచనాలే శ్రీరామరక్ష అని ఏస్థాయిలో ఉన్నా అక్కాచెల్లెళ్ల ప్రేమ వెలకట్టలేనిదని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం ఆయన నివాసంలో తన అక్కాచెల్లెళ్లతో రాఖీ కట్టించుకున్న అనంతరం మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ప్రేమకు ప్రతీక రాఖీ పండుగన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురు మహిళలు శనివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీలు కట్టారు. బీఆర్ఎస్ నాయకులు మెరుగు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి సేవలో ప్రముఖులు



సీబీఐ డీఐజీ శివసుబ్రమణ్యంను ఆశీర్వదిస్తున్న అర్చకులు

కీసర, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామిని సీబీఐ డీఐజీ శివసుబ్రమణ్యం కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు ఆయనకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు. అదేవిధంగా పేట్‌బషీర్‌బాగ్ డీసీపీ కోటిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.

రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ అన్నారు. ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. కొత్తగా పాస్‌బుక్కులు పొందిన రైతులు ఈ నెల 13న ఆయా ఏఈవోల వద్ద బీమా కోసం నమోదు చేయించుకోవాలన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, పార్టీ మండల/పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, నాయకులు శ్రీశైలం, గుర్రం కేశవులు కృష్ణనాయక్, ఖాదర్ ఖాద్రి, మల్లేశ్ పాల్గొన్నారు.

మండలం ఏర్పాటుకు మహిళల దీక్ష

తలకొండపల్లి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కొత్త మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నెలలుగా కొనసాగుతున్నాయి. మండలంలోని గట్టిప్పలపల్లిని సమీప గ్రామాలతో కలిపి మండలం చేయాలని కోరుతున్నారు. శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయ పార్టీల, సంఘాల నాయకులు, మహిళలు నిరసన ర్యాలీ చేపట్టారు. కొత్త మండలం ఏర్పాటుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి చొరవ తీసుకొని ప్రజల డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జేఏసీ నాయకులు, మహిళలు కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్ గౌడ్, శరత్ చంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కొమురం భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, మండ్లీ రాములు

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆర్థికాభివృద్ధి, ఆత్మగౌరవ పెంపు, హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, చెంచు సంఘం రాష్ట్ర నాయకుడు మండ్లీ రాములు అన్నారు. ఆమనగల్లులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం రాములు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కొమురం భీం విగ్రహానికి నివాళులర్పించారు. చెంచుల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఇందిర గిరి జల వికాసం పథకాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, మల్లయ్య, పి.శ్రీకాంత్, ఖాదర్, అంజినాయక్, అలీం, మైసయ్య, రాజేశ్, షాబుద్దీన్, ప్రవీణ్, కొండల్‌రెడ్డి, కరీం, విజేందర్, పి.రాజు, మైసయ్య, సందీప్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాను అందజేస్తున్న వైస్‌చైర్మన్ జీఎస్ కోహ్లీ తదితరులు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యా సంస్థల్లో శనివారం 21వ గ్రాడ్యుయేషన్, ప్లేస్‌మెంట్స్ డే-2025ను నిర్వహించారు. జీఎన్ఐటీసీ, జీఎన్ఐటీ నుంచి 1,970మంది పట్టభద్రులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పట్టాలను అందజేశారు. బ్యాచిలర్/మాస్టర్స్ డిగ్రీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన 54మందికి గోల్డ్, సిల్వర్ మెడల్స్ బహూకరించారు. మల్టీ నేషనల్ కంపెనీల్లో ఆన్‌అండ్ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా ఉద్యోగాలు పొందిన 1,679 మందికి యాజమాన్యం నియామక పత్రాలు అందజేసింది. కార్యక్రమంలో గురునానక్ విద్యా సంస్థల వైస్‌చైర్మన్, వర్సిటీ చాన్స్‌లర్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, వైస్ చాన్స్‌లర్ హెచ్.ఎస్.సైనీ, డైరెక్టర్లు ఎస్.శ్రీనాథరెడ్డి, సంజీవ్‌శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ కె.వెంకట్రావు, రిషీసయాల్, హరూన్ రషీద్, ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ ఎస్.వీ.రంగనాయకులు పాల్గొన్నారు.



అయినాపూర్‌లో వ్యవసాయ బోర్ల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న మహిళలు

తాగునీటి కష్టాలు

దోమ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయినాపూర్ గ్రామంలో కొద్ది రోజులుగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శికి తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. మిషన్‌భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని, బీసీ కాలనీకి తాగునీటిని సరఫరా చేసే బోరు మోటార్ సైతం పాడైపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో పొలాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

విలువైన భూములపై కన్ను

● తాండూరులో ఎయిడెడ్ పాఠశాలల స్థలాల కబ్జాకు యత్నం ● కోర్టుల్లో కేసులు ఉండగానే ఆక్రమణలు

తాండూరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): తాండూరులో రియల్టర్ల కన్ను కళాశాలలు, పాఠశాలల స్థలాలపై పడింది. మిషనరీలు, ఎయిడెడ్, పాఠశాలల ఖాళీ స్థలాలు, మైదానాలు, మార్కెట్ల భూములు తమవని పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నిస్తున్నారు. తాజాగా తాండూరులో క్రిస్టియన్ మిషనరీకి చెందిన రూ.కోట్ల విలువైన స్థలంపై కొందరు కన్నేశారు. సర్వే నంబర్లు 61, 62లలో 33ఎకరాల్లో విలియమూన్ స్కూల్ ఆవరణ ఉంది. ఇదే హైస్కూల్‌లో ప్రస్తుత అసెంబ్లీ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ సైతం చదువుకున్నారు. ఈ హైస్కూల్‌కు చెందిన 36గుంటల భూమి కబ్జాకు కదీలు పాతుతుండగా క్రిస్టియన్ సంస్థలు అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఇదే విషయమై ఇటీవల తాండూరుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సైతం ఫిర్యాదు చేశారు.



తాండూరులో విలియమూన్ హైస్కూల్ స్థలం కబ్జా కాకుండా అడ్డుకుంటున్న క్రిస్టియన్ సంఘాలు(ఫైల్)

విద్యా సంస్థల ఆస్తులపై కన్ను.. కోర్టు కేసులు

తాండూరులోని విజయ విద్యాలయ ఎయిడెడ్ పాఠశాల పరిధి ప్రభుత్వ భూమిని స్కూల్ యాజమాన్య కమిటీ పేరిట కబ్జాచేసి దుకాణాలు నిర్మిస్తున్నారు. సర్వే నంబర్ 111 భూమిలో నిర్మాణ పనులపై ఫిర్యాదులొచ్చాయి. కబ్జాపై వికారాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు. యాజమాన్య కమిటీ సైతం స్కూల్ స్థలం కబ్జాకు యత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ అంశాన్ని రెవెన్యూ అధికారులు తేల్చడంలేదు. అలాగే తాండూరులో సెయింట్ మార్క్స్ హైస్కూల్‌కు చెందిన 26గుంటల భూమి హైకోర్టు విచారణలో ఉంది. ఈ భూమి తమదని ఓ వ్యక్తి కోర్టు కేసు వేశాడు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. మొదట కింది కోర్టుల్లో తేల్చుకోవాలని సూచించింది. ఈ స్థలం విషయంలో పలుమార్లు గొడవపడ్డారు. యాజమాన్య కమిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ స్థలానికి సంబంధించి రికార్డులున్నాయని, స్కూల్ యాజమాన్యమే కబ్జా చేసిందని కొందరు ఫిర్యాదు చేశారు. తాండూరులో చందాలు పోగుచేసి నిర్మించిన కన్య పాఠశాల భవనంపై సైతం కబ్జాకోరులు కన్నేశారు. ఈ స్కూల్ మూతపడడంతో ఆ స్కూల్‌లో సేవా కార్యక్రమాల నిర్వహణ పేరిట స్వాధీనానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానికులు తిప్పికొట్టారు. స్కూలును పునఃప్రారంభించేందుకు యజమాన్యం చర్యలు చేపడుతోంది. తాండూరులోని శిశుమందిర్ పాఠశాలపైనా కొందరి కన్ను పడింది. ఎండోమెంట్ పరిధిలో గల ఈ స్థలాన్ని లీజుకు తీసుకొని తిష్ఠేయాలని కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ స్థలాన్ని తమకు కేటాయించాలని వీరశైవ సమాజం దేవాదాయ శాఖను కోరుతోంది. స్థల పరిరక్షణకు అక్కడ వేదపాఠశాలను ఏర్పాటు చేస్తామని సమాజ ప్రతినిధులు అధికారులను కోరుతున్నారు. కాగా 'తాండూరు పీపుల్స్ డిగ్రీ కాలేజీకి చెందిన 27ఎకరాల స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రజల్లారా మేల్కోండి.' అని విద్యా వికాస్ సమితి పేరిట కరపత్రాలు పంచారు. రూ.20కోట్ల విలువైన ఆస్తిని రక్షించుకుందామని ప్రజలను కోరుతున్నారు. ఈ భూమి తమదంటూ ప్రైవేట్ వ్యక్తులు, ట్రస్టుదని మరికొందరు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉంటే ఈ స్థలంలో ఇప్పటికే క్రయవిక్రయాలు చేపట్టడం గమనార్హం!



విజయ విద్యాలయ స్థలంలో దుకాణాలు

మాఫియాకు సహకరిస్తున్న అధికారులు



ఇక్కడ భూ మాఫియా తయారైంది. జాగలపై కోర్టు కేసులు ఉండగానే కబ్జా చేస్తున్నారు. అక్రమార్కులకు అధికారులు కూడా సహకరిస్తున్నారు. కోర్టులో కేసు తేలేదాకా వేచి చూడాలి. తాండూరులో ప్రస్తుతం ప్రభుత్వ ఆస్తులు, ఎయిడెడ్ స్కూళ్ల స్థలాలపై కన్నేశారు. అవి ప్రైవేట్ భూములే అయితే దశాబ్దాల పాటు స్కూళ్లు ఎలా నడిశాయి?

-విజయలక్ష్మీపండిత్, సీపీఐ జిల్లా కార్యదర్శి, తాండూరు

కోర్టు ఉత్తర్వుల మేరకు నడుచుకుంటాం



విలియమూన్ హైస్కూల్ మైదాన స్థలం సర్వేకు దరఖాస్తు చేస్తే సర్వే చేసి హద్దులు నిర్ధారిస్తాం. విజయ విద్యాలయ స్థల సమస్యపై తదుపరి ఆదేశాలొచ్చే వరకు జోక్యం చేసుకోవద్దని కోర్టు ఆర్డరిచ్చింది. సెయింట్ మార్క్స్ పీపుల్స్ డిగ్రీ కాలేజీ స్థలాల సమస్య కూడా కోర్టు పరిధిలోనే ఉంది. కోర్టు ఉత్తర్వుల మేరకు మేం నడుచుకుంటాం.

- తారాసింగ్, తహసీల్దార్, తాండూరు



నియామకపత్రాన్ని అందజేస్తున్న బర్క కృష్ణ

రాజ్యాధికారానికి బీసీలు ఏకం కావాలి

షాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారం దిశగా బీసీలు ఏకంకావాలి బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. ముద్దెంగూడలో శనివారం బీసీ సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధానకార్యదర్శి మల్లేష్‌లను ఎన్నుకున్నారు. కృష్ణ మాట్లాడుతూ... బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, దయాకర్ చారి, అజయ్‌కుమార్, సుదర్శన్, నర్సింహులు, వెంకటేష్‌గౌడ్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, విఠల్, మల్లేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను ఎత్తేయాలి

● గ్రామంలో మద్యం అమ్మితే రూ.10లక్షల జరిమానా
● ఉత్తరాసిపల్లి వాసుల తీర్మానం



తీర్మానం చేసిన గ్రామస్తులు

కొందుర్గు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గ్రామంలో మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గ్రామస్తులు తీర్మానించారు. ఎవరైనా మద్యం అమ్మితే రూ.10లక్షల జరిమానా విధిస్తామని షాపుల వారిని హెచ్చరించారు. అలాగే మద్యం అమ్ముతున్నారనే వివరాలు తెలిపితే రూ.10వేల నజరానా ఇస్తామని ప్రకటించారు. కొందుర్గు మండలం ఉత్తరాసిపల్లిలో ఉదయం మొదలు, రాత్రి వరకు యువత, కొందరు రైతులు మద్యం తాగుతూ బానిసవుతున్నారని వాపోయారు. కష్టపడి సంపాదించిన డబ్బంతా మద్యానికే వెచ్చిస్తుండడంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మద్యం అమ్ముతున్నారని ఎక్సైజ్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇక లాభం లేదని తామే బెల్ట్‌షాపుల నియంత్రణకు పూనుకున్నామని తెలిపారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



ఆమనగల్లులో కేక్‌కట్ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, వస్పుల శ్రీకాంత్

ఆమనగల్లు/తలకొండపల్లి/కడ్తాల్/చేవెళ్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఆమనగల్లులో నిర్వహించారు. రాజీవ్‌చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మండ్లీ రాములు, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, క్యామ రాజేశ్, షాబుద్దీన్, కొండల్‌రెడ్డి, కరీం, జగదీశ్, మహేందర్, శివ, హరి తదితరులు పాల్గొన్నారు. తలకొండపల్లిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అజీం, రవీందర్, డిగ్రీ కృష్ణ, ఆరిఫ్, శ్రీశైలం, రమేశ్, నరేశ్, భరత్‌రెడ్డి, రాజేందర్, రేణురెడ్డి, డేవిడ్, శంకర్, ప్రకాశ్‌గౌడ్, నరేందర్, వెంకటేశ్, సురేశ్, సాయి పాల్గొన్నారు. కడ్తాలలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి జెండావిష్కరించి కేక్‌కట్ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్ హాజరయ్యారు. దళపతిగౌడ్, భరత్‌కుమార్, వినోద్‌కుమార్, మల్లేశ్, కృష్ణ, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రమేశ్, నరేశ్, విఠల్, మహేశ్, శ్రీను, మహేందర్, దర్శన్, పవన్, హరి పాల్గొన్నారు. అలాగే జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవాన్ని శనివారం చేవెళ్లలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మహిపాల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కాలె శ్రీకాంత్, మాలతికృష్ణారెడ్డి, నాయకులు పాండుయాదవ్, జె.లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, లావణ్యశంకర్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా దరఖాస్తులకు 13వరకు గడువు

పెద్దేముల్/పూడూరు/కీసర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 13 వతేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయాధికారి పవన్‌ప్రీతమ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 2025 జూన్ 5వ తేదీ నాటికి పట్టాపాసుబుక్ పొంది 18 నుంచి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇదివరకే రైతుబీమా దరకార్డు, నామిని మార్పులు చేసుకోదలచిన వారు సంబంధిత ఏఈవోకు దరఖాస్తు అందజేయాలని తెలిపారు. నూతన పాసు పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబీమా దరఖాస్తులను వ్యవసాయ విస్తీర్ణ అధికారికి ఇవ్వాలని కీసర మండల వ్యవసాయ అధికారి మాధవీలత సూచించారు.



గాయత్రీ ధారణలో పద్మశాలీలు

ఘనంగా గాయత్రీధారణ యజ్ఞం

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులోని భక్తమార్కండేయఆలయంలో శనివారం 39వ నూలు పూర్ణిమ గాయత్రీ ధారణ యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్లు పట్టణ, వివిధ గ్రామాల పద్మశాలీలు, మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ, సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వరకు భక్తమార్కండేయ స్వామి ఊరేగింపు, భజన కార్యక్రమాలు, ధ్వజారోహణ కార్యక్రమాలు కొనసాగాయి. అంతకు ముందు మహిళలు మంగళ హారతులతో ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జి.శ్రీనివాస్, కార్యదర్శి శివలింగం, కోశాధికారి సత్యరాములు, మామిడిశెట్టి రవి, చెరకు రవి, అప్పం అలివేలు, మన్న గిరి, యాదగిరి, సురేశ్, తిరపతయ్య, ప్రవీణ్, మహేశ్, శ్రీధర్, శివ, పుల్లయ్య, యాదయ్య, తిరుమలేశ్, యాదమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

మార్కండేయ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా మహేశ్

ఆమనగల్లు మార్కండేయ పద్మ శాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన గుద్దేటి మహేశ్ నియమితులయ్యారు. మార్కండేయ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో మహేశ్‌ను ఎన్నుకున్నారు. సంఘం నాయకులు బాలకృష్ణ, శివలింగం, సత్యరాములు, రవిలు మహేశ్‌కు ఎన్నిక పత్రాన్నిచ్చి సత్కరించారు. సంఘం అభివృద్ధికి పాటుపడతానని మహేశ్ తెలిపారు.

మండపంలో పెళ్లికొడుకుకు రాఖీ కట్టిన అక్క



అన్వేష్‌రెడ్డికి రాఖీ కడుతున్న అక్క మౌనిక

మొయినాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): పెళ్లి మండపంలో పెళ్లి కుమారుడికి అక్క రాఖీ కట్టారు. వివరాలిలా ఉన్నాయి. కేశంపేట్ మండలం పాపిరెడ్డిగూడకు చెందిన అన్వేశ్‌రెడ్డి వివాహం రాజేంద్రనగర్ మండలం సన్‌సిటీ ప్రాంతానికి చెందిన నిశితతో శనివారం మొయినాబాద్ స్టార్ గార్డెన్‌లో జరిగింది. ఇదే రోజు రాఖీపౌర్ణమి కావడంతో అన్వేశ్‌రెడ్డి అక్క మౌనిక పెళ్లి మండపంలోనే తమ్ముడికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. తమ్ముడికి అక్క రాఖీ కట్టిన ఈ అపురూప దృశ్యం సోదరసోదరీమణుల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచిందని పెళ్లికొచ్చిన వారు అన్నారు.

రేపు అమరుల సంస్మరణ సభలు



మహేశ్

చేవెళ్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఈ నెల 11న మాల అమర వీరుల సంస్మరణ సభలను నిర్వహించుకుందామని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మహేశ్ తెలిపారు. శనివారం చేవెళ్లలో ఆయన మాట్లాడుతూ.. 1997 ఆగస్టు 11న హైదరాబాద్‌లో మాలలపై జరిపిన దాడిలో కొందరు మాల సోదరులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది గాయపడ్డారని తెలిపారు. అసువులుబాసిన పీవీ రావు, అనేక మంది అమరుల త్యాగాలను స్మరించుకుంటూ సోమవారం సమావేశాలు, నివాళి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మాలలకు రిజర్వేషన్లను దూరం చేయాలని చూస్తున్న ప్రభుత్వాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ది ప్రజా సంక్షేమ పాలన

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి/పూడూరు/కులకచర్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్‌ది ప్రజాసంక్షేమ పాలన అని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి ఆర్టీసీ బస్టాండ్‌లో కొత్తగా వచ్చి ఐదు బస్సులను శనివారం హైదరాబాద్, మహబూబ్‌నగర్ రూట్లలో ప్రారంభించారు. పరిగి డిపోకు ఇప్పటికే 18కొత్త బస్సులు తీసుకొచ్చామని, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన డిపోగా మారుస్తామని తెలిపారు. పరిగిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీఎం సుఖేందర్‌రెడ్డి, నాయకులు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, పరుశరాంరెడ్డి, కె.హన్మంత్‌ముదిరాజ్, ఇ.కృష్ణ, బీఎస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే పరిగిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 205 మందికి రూ.76లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఇదిలా ఉంటే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని రామ్మోహన్‌రెడ్డికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) కులకచర్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. పరిగిలో ఎమ్మెల్యేను కలిసిన వారు సమస్యలను వివరించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు బీమ్‌రెడ్డి, బీఎస్.ఆంజనేయులు, శివకుమార్‌గౌడ్, పాండు, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.



పరిగి బస్టాండ్‌లో కొత్త బస్సులను ప్రారంభిస్తున్న రామ్మోహన్‌రెడ్డి


వికారాబాద్‌లో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న చిన్నారి


పరిగి: ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

తాండూరు: సోదరుడు నర్సింహారెడ్డికి రాఖీ కడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




వికారాబాద్: మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు రాఖీలు కడుతున్న బీఆర్ఎస్ పార్టీ మహిళా సభ్యులు


తాండూరు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు రాఖీ కడుతున్న మహిళా మోర్చా కార్యదర్శి సాహు శ్రీలత

సంప్రదాయబద్ధంగా రక్షాబంధన్

అనుబంధాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీపౌర్ణమి వేడుకలను వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. అనురాగం, ఆత్మీయత, అప్యాయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీదుకాణాలు, స్వీట్‌షాపులు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. రక్షాబంధన్ సంబురాలతో పల్లెల్లో, పట్టణాలలో పండగ వాతావరణం నెలకొంది. బస్టాండ్‌లు ప్రయాణికులతో రద్దీగా మారాయి.


కొడంగల్: రాఖీ కడుతున్న యువతులు


మర్పల్లి: సోదరుడికి రాఖీ కట్టి హారతి ఇస్తున్న చెల్లెళ్లు


తాండూరు: రాష్ట్ర శాసన మండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి నర్మదారెడ్డి


తాండూరు: ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి రాఖీ కడుతున్న పెద్దేముల్ మాజీ వైస్ ఎంపీపీ మధులత


దౌల్తాబాద్: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్కయ్యలు


బంట్వారం: తోర్మామిడిలో..


పరిగి: మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి అర్చన


తాండూరు రూరల్: కస్తూర్బా పాఠశాలలో కాంగ్రెస్ నాయకులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు

కొడంగల్ రూరల్: హస్నాబాద్‌లో రాఖీలు కడుతున్న చెల్లెళ్లు




యాలాల: హాజీపూర్‌లో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు


ధారూరు: మిఠాయి తినిపిస్తున్న చెల్లెలు


బొంరాస్‌పేట్: రాఖీ కడుతున్న సోదరి


మోమిన్‌పేట్: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్కాచెల్లెళ్లు


దోమ: అన్నకు రాఖీ కట్టిన సోదరి

కీసర: కీసర సీఐ ఆంజనేయులుకు రాఖీ కడుతున్న విద్యార్థులు




ఘట్‌కేసర్: సోదరులకు రాఖీలు కడుతున్న ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని


ఘట్‌కేసర్: పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

'నులి'పేద్దాం

(ఐదో పేజీ తరువాయి)

ఉన్న నులిపురుగులు నోటి ద్వారా పేగుల్లోకి చేరి అక్కడ తిష్టవేస్తాయి. పేగులో ఉన్న ఆహారంలోని పోషకాలను గ్రహిస్తూ మెల్లిమెల్లిగా వృద్ధి చెందుతుంటాయి. దీనివల్ల చిన్నారుల్లో రక్తహీనత ఏర్పడుతుంది. నులిపురుగులు పెరిగి కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలకు దారితీస్తుంది. ఒక్కోసారి చిన్నారులు తీవ్ర అనారోగ్యం బారినపడే ప్రమాదం కూడా ఉంటుంది. చేతులను, చేతి గోళ్లను శుభ్రం చేసుకునేలా, పరిశుభ్రమైన నీటిని తాగేలా వారికి చిన్నతరం నుండే నేర్పించాలి.

దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి..

దీర్ఘాకాలిక వ్యాధులు ఉన్నవారికి, ఇతర మందులు వాడుతున్న వారికి, ఫిట్స్ ఉన్న వారికి అల్బెండజోల్ మాత్రలను వేయొద్దని అధికారులు వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. మిగతావారిలో ఎవరికైనా మందులు వేసిన తర్వాత ఏమైనా దుష్పలితాలు కనిపిస్తే మండల వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. వైద్య శాఖ మార్గదర్శకాల ప్రకారం 1-3 ఏళ్లలోపు చిన్నారులకు సగం మాత్రను చెంచాలో పొడి చేసి కొంచెం నీరు కలిపి తాగిస్తారు. 3-19 ఏళ్లలోపు చిన్నారులు, కిశోర బాలలకు పూర్తి మాత్రను ఇచ్చి బాగా నమలమని చెబుతారు. 3 ఏళ్ల నుంచి 10 ఏళ్ల వరకు పిల్లలకు పూర్తి మాత్ర మింగితే కొద్ది మందిలో గొంతులో ఇరుక్కోవడం జరుగుతుంది. దీనితో మాత్రను నమిలి మింగమని చెబుతారు. మాత్ర వేసిన తర్వాత అతికొద్ది మందిలో స్వల్ప దుష్ఫలితాలు కనిపిస్తాయని దీనికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు


దుద్యాల: ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తజనం

దుద్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం 3వ శనివారం సందర్భంగా దుద్యాల మండలంలోని చిలుముల్ మైలారం పరిధిలోని మామిడికుంట ఆంజనేయస్వామి సన్నిధికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ ప్రాంగణంలో కొబ్బరి కాయలను రూ.40 నుంచి 50 వరకు విక్రయించడంతో భక్తులు ఇబ్బందిపడ్డారు.

యాలాల: జుంటుపల్లి సీతారామస్వామి ఆలయం శ్రావణమాసం మూడో శనివారం భక్తులతో కిటకిటలాడింది. మూడో శనివారంతో పాటు పౌర్ణమి కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన బిచ్చల మల్లయ్య ఆలయం వద్ద అన్నదానం చేశారు.

కులకచర్ల: బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రుద్రహోమం వైభవంగా నిర్వహించారు. భక్తులు హోమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్య దగ్గరుండి పర్యవేక్షించారు. అర్చకులు దశరథం, పాండు శర్మ, అనంతమ శర్మ, అమరేందర్ భక్తులతో రుద్రహోమం నిర్వహించారు.

కొడంగల్: పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్ష తులసి అర్చనను పురోహితులు వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, తోమాలసేవ, అర్చన అనంతరం స్వామివారికి పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం లాంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేష పుష్పాలతో, వజ్ర వైఢుర్యాలతో అలంకరించి తులసి అర్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు పాల్గొన్నారు.

తాండూరు: శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా శనివారం తాండూరు అయ్యప్పస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. బీజేపీ బీసీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బొప్పి శ్రీహరి స్వామి అన్నదానం చేపట్టారు. అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు.


తాండూరు: అయ్యప్ప స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామివ్రతం ఆచరిస్తున్న భక్తులు

క్రైం కార్నర్

కోడి కోసం కొట్లాట.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ధారూరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కోడి కోసం జరిగిన కొట్లాటలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఈనెల 1వ తేదీన రాంపూర్ తండాకు చెందిన సబావత్ మోహన్‌పై తన కోడిని చంపారని అదే తండాకు చెందిన శంకర్‌తో గొడవకు దిగాడు. దీంతో శంకర్‌తో పాటు భార్య లక్ష్మీబాయి, కుమారుడు రాజేష్‌లు గొడ్డలి, రోకలితో దాడిచేశారు. ఈ ఘటనలో మోహన్ తలకు తీవ్రంగా గాయమై అపస్మారకస్థితిలోకి వెళ్లటంతో కుటుంబసభ్యులు వికారాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఈనెల 5న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

దుద్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గేటు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని గండి హనుమాన్ తండాకు చెందిన హనుమంతు హైదరాబాద్ నుంచి స్కూటీపై సొంత గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో లగచర్ల గేటు సమీపంలోకి రాగానే హకీంపేట్ నుంచి వస్తున్న శ్రీసాయి కన్‌స్ట్రక్షన్‌కు చెందిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో హనుమంతు తలకు తీవ్ర గాయాలు కావడంతో కోస్గి ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్‌కు తరలించారు. హనుమంతు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, మండలంలోని గ్రామాల్లో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్ల నిర్మాణానికి కావాల్సిన మట్టిని టిప్పర్‌ల సాయంతో తరలిస్తున్నాడు. దీంతో నిత్యం రోడ్లపై చాలా వరకు టిప్పర్లు అతివేగంగా వెళ్తున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని రోడ్లపైకి రావాలంటనే జంకుతున్నారు.

మరింత సహకారం

(ఐదో పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఒక్కో సంఘానికి రూ.3.16 లక్షలు

జిల్లాలో 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) ఉండగా, వాటిలో 13 సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలు(ఎఫ్‌పీవో)గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. బంట్వారం, ధారూరు, మోత్కూరు, షాబ్దీమీనపల్లి, హస్నాబాద్, కులకచర్ల, మోమిన్‌పేట్, పరిగి, పూడూరు, దౌల్తాబాద్, శివారెడ్డిపేట్, మర్పల్లి, యాలాల్ ఎఫ్‌పీవోలుగా ఎంపికయ్యాయయి. ఈ సంఘాల నిర్వహణకు ఒక్కో సంఘానికి ప్రతిఏటా రూ.6 లక్షల వంతున మూడేళ్ల వరకు రూ.18 లక్షలు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఎన్‌సీడీసీ) ద్వారా కేంద్ర ప్రభుత్వం కేటాయించనుంది. ఈ సంఘాల నిర్వహణకు కేటాయించిన నిధుల్లో మొదటి విడతను ఇటీవల విడుదల చేసింది. మొదటి విడతలో ఒక్కో సంఘానికి రూ.3.16 లక్షల వంతున కేటాయించారు. ఇటీవల రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన చెక్కులు, పత్రాలను ఎఫ్‌పీవో నిర్వాహకులకు అందజేశారు.

కార్యాలయ నిర్వహణ వ్యయం...

సీఈవో/మేనేజర్ వేతనం రూ.25 వేల వరకు, అకౌంటెంట్ వేతనం రూ.10 వేలకు మించకుండా ఖర్చు చేయాల్సి ఉంటుంది. కార్యాలయం అద్దె కింద ఏడాదికి రూ.48 వేలు, విద్యుత్, టెలిఫోన్ ఛార్జీల కింద ఏడాదికి రూ.12 వేలు, కంప్యూటర్, ప్రింటర్, ఇతర సామగ్రి కొనుగోలు కోసం రూ.లక్ష వరకు వెచ్చించే వెసులుబాటు కల్పించారు. ప్రయాణ ఛార్జీలు, సమావేశాల ఖర్చుల కింద రూ.18 వేలు, ఇతర ఖర్చులు రూ.12 వేలకు మించకుండా వెచ్చించాల్సి ఉంటుంది. ప్రారంభంలో యాజమాన్యం ఖర్చుల కింద తొలి విడతలో రూ.3.16 లక్షల వంతున సంఘాల ఖాతాలకు బదిలీ చేసింది. సంఘాల నిర్వహణకు కేటాయించిన ఈ నిధులు ఖర్చు చేసి ఇందుకు సంబంధించిన బిల్లులు సమర్పించిన తర్వాత మిగతా నిధులు ఎఫ్‌పీవో ఖాతాలో జమ చేయనున్నారు. రెండు, మూడవ సంవత్సరంలోనూ ఇదే విధంగా జమ చేయనున్నారు.

'మోదీ ప్రభుత్వానికి ఏజెంటుగా పనిచేస్తున్న ఎన్నికల సంఘం'

పరిగి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ ఏజెంటుగా పని చేస్తోందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య ఆరోపించారు. బిహార్‌లో ఓట్ల తొలగింపుపై ఎన్నికల కమిషన్ చర్యలను నిరసిస్తూ శనివారం పరిగిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి అధికారం తప్పా రాజ్యాంగం నచ్చడం లేదన్నారు. బీజేపీకి అడ్డదారులు తప్ప రాజ్యాంగబద్ధంగా గెలిచే సత్తా లేదన్నారు. ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్‌లో అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు బిహార్‌లోనూ కుట్ర చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ హబీబ్, యాదగిరి, సత్తయ్య, రాఘురాం, రాంచందర్, చెన్నారెడ్డి, యూసుఫ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి

పెద్దేముల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జె.బంద్యప్ప అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మండలంలోని ఇందూరు గ్రామానికి చెందిన జె.బంద్యప్ప కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స పొందుతున్న ఆయన శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్‌చైర్మన్ నారాయణరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇందూరు గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కోట్‌పల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా ఉన్న ఇందూరు గ్రామానికి చెందిన జె.బంద్యప్పది పేదకుటుంబం కావడంతో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇందూరు నరేందర్ రూ.10వేలు, కోట్‌పల్లి ఏఎంసీ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డిలు రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు.

కందనెల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

పెద్దేముల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కందనెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. శ్లాబుల ప్రకారం ఇంటిబిల్లులు ఆలస్యం లేకుండా ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు.

ప్రొసీడింగ్ అందజేత

దుద్యాల: మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుకు ప్రొసీడింగ్ అందించి ఇంటి నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవినాయక్ పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

తాండూరు రూరల్: బెల్కటూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నర్సమ్మ నిరుపేద కుటుంబం కావడంతో ఆమె కూతురు వెంకట లక్ష్మి వివాహానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నగదును అందజేశారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, బెల్కటూర్ వెంకటేష్, గాజుల మాధవి ఉన్నారు.

హిందూ ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షురాలిగా స్వప్న పరిమళ్

తాండూరు,ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తాండూరు హిందూ ఉత్సవ కేంద్రసమితి అధ్యక్షురాలిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల నర్సింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఎన్నికలు నిర్వ హించారు. గౌరవ అధ్యక్షులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వరుసగా ఐదవ సారి సాయిపూర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింహులు ఎన్నిక కావడం ఎన్నికల్లో విశేషం. కోశాధికారిగా ఎర్రంపల్లి సంతోష్ కుమార్ ఎన్నుకున్నారు. ఇంకా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కొడంగల్/యాలాల/పూడూరు/కీసర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా యాలాల మండలంలోని దేవనూరులో మండల యువజన కాంగ్రెస్ నాయకులు దేవనూరు రఫీక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కీసరలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర వినోద్ ఆధ్వర్యంలో శనివారం కీసర ప్రధాన చౌరస్తాలో యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. పూడూరు మండలం మన్నెగూడ పార్టీ కార్యాలయం వద్ద పూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు కండ్లపల్లి శ్రీనివాస్, అజీమ్ పటేల్ పాల్గొన్నారు.

16న పరిగికి మందకృష్ణ రాక

పరిగి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 16న పరిగిలో జరిగే దివ్యాంగుల, చేయూత పింఛన్‌దారుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగళ్ళ ప్రశాంత్‌మాదిగ కోరారు. 16న జరిగే సభకు సంబంధించిన శనివారం పరిగిలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ హాజరవుతున్నారని తెలిపారు.

జలమయం

(ఐదో పేజీ తరువాయి)

పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో ఉదయం కురిసిన భారీ వర్షానికి పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. దీంతో ఆ గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. నిత్యావసర సరుకులు తడిచిపోవడంతో అవస్థలు పడ్డారు. గ్రామంలో ప్రధాన వీధులు, అక్కడ ఇలాంటి పరిస్థితులు చూసి అధికారులు పరిశీలించి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మర్పల్లి మండలంలో..

మర్పల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ వర్షంతో పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు మేలు జరుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పెద్దేముల్ మండలంలోని జోరుగా వర్షం కురిసింది. వారం రోజుల తర్వాత పెద్ద వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కొడంగల్ మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. మండలంలోని చెరువులు, కుంటల్లో వరద నీరు చేరింది. పంట పొలాల్లోకి భారీగా నీరు చేరడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అలాగే యాలాల మండలం పరిధిలోని రాస్నం, పగిడియాల్, బాణాపూర్, ముద్దాయిపేట్ తదితర గ్రామాల్లో సుమారు గంటల పాటు వర్షం కురిసింది.

ఘట్‌కేసర్‌లో మోస్తరు..

ఘట్‌కేసర్‌లో ఉదయం మోస్తరు వర్షం కురిసింది. ఎంత వర్షం కురిసినా వాతావణం చల్లబడకపోవడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం దాదాపు అరగంటకు పైగా వర్షం కురిసినా తిరిగి ఎండ తీవ్రత కొనసాగింది.


కొడంగల్ శివారులో పంట పొలంలో నిలిచిన వర్షపు నీరు